# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**

**తేదీ : 5 నవంబర్, 2020.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
**గౌరవ ముఖ్యమంత్రి,**
**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,**
**వెలగపూడి.**

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : తాడేపల్లి మున్సిపాలిటీ పరిధిలో రిజర్వుడు (యు–1) జోన్‌లో ఉంచిన 178 ఎకరాల భూమిని రెసిడెన్షియల్ జోన్‌గా మార్చాలని కోరుతూ....**

**ఆర్యా!**

రాష్ట్ర విభజన అనంతరం గత ప్రభుత్వం రూపొందించిన రాజధాని మాస్టర్ ప్లాన్ (సిఆర్‌డిఎ)లో తాడేపల్లి మున్సిపాలిటీలో భాగంగా ఉన్న 178 ఎకరాలను యు–1 జోన్‌గా ప్రకటించారు. గతంలో ఈ భూమి రెసిడెన్షియల్ జోన్‌లో ఉన్నది. ఈ 178 ఎకరాలు తాడేపల్లి, కుంచనపల్లి, కొలనుకొండ గ్రామాలకు చెందిన 225 మంది సన్న, చిన్నకారు రైతులకు చెందినది. వీరి కుటుంబాలకు ఈ భూమే ఆధారంగా ఉన్నది. గత ప్రభుత్వం యు–1 జోన్‌గా ఈ భూములను ప్రకటించడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రైతులు తమ భూమిలో చిన్న పంపు షెడ్డు లేదా పశువుల షెడ్డు నిర్మించుకోవడానికి కూడా అనుమతించకుండా నిబంధనలు ఉన్నాయి. రైతుల కుటుంబ ఆర్థిక అవసరాల నిమిత్తం ఈ భూములు అమ్ముకోవాలన్నా యు–1 జోన్‌లో ఉన్నందున కొనడానికి ఎవరూ సిద్ధపడటం లేదు. దీని వలన రైతులు తమ పిల్లల చదువులు, వివాహాలు, ఉపాధి, వైద్య అవసరాలకు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా ఈ 3 గ్రామాల రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.

సిఆర్‌డిఎ మాస్టర్ ప్లాన్ ప్రతిపాదించిన వెంటనే ఈ ప్రాంతం రైతులంతా తమ అభ్యంతరాలను ప్రభుత్వానికి, సిఆర్‌డిఎ అధికారులకు తెలియజేశారు. గత ప్రభుత్వం వీరి గోడు పట్టించుకోలేదు. అదే సమయంలో ఈ భూములను ఆనుకొని ఉన్న భూములలో జయభేరి, లింగమనేని, మంజీరా వంటి సంస్థలకు అపార్ట్‌మెంట్లు, విల్లాలు నిర్మించడానికి అనుమతులు ఇచ్చారు.

కావున యు–1 జోన్ పరిధిలో తాడేపల్లి పట్టణ ప్రాంతంలో ఉన్న 178 ఎకరాల భూమిని గతంలో వలె రెసిడెన్షియల్ జోన్‌లోకి మార్చేలా, రైతులకు న్యాయం జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి